తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
23 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :




## 135వ వసంతంలోకి
# అడుగిడుతున్న సింగరేణి..

- అప్రతిహతంగా బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకత..
- అవంతరాలు..ఆవరోధాలు అధిగమించి సుస్థిర స్థానం..
- థర్మల్ విద్యుత్ కేంద్రాలు..సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ..
- ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాక్‌లు కొనుగోలు ..
- సింగరేణి సంస్థపై ఆధారపడ్డ అనేక పరిశ్రమలు ..
- ప్రత్యక్షంగా 44 వేల ఉద్యోగులు ..
- పరోక్షంగా 40వేల కాంట్రాక్టు..ఔట్‌సోర్సింగ్ కార్మికులు..
- సింగరేణి చరిత్రలో అత్యధిక ఉత్పత్తి తీస్తున్న జీడీకే.ఓసీ-5..
- 23న సింగరేణి వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు ..

7

## టిబిజికెఎస్ నుంచి ఏఐటియుసిలోకి..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణిలో గతంలో టిబిజికెఎస్ యూనియన్‌లో పనిచేసి ఆదివారం ఏఐటియుసిలో చేరిన ఉద్యోగులు దోరగండ్ల మల్లయ్య, బక్కతట్ల సమ్మయ్య, మిడివెల్లి రవీందర్ గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఆర్జీ-వన్ జనరల్ బాడీ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వారికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంతో పాటు ఆర్జీ-వన్ సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి కార్యదర్శి దాసరి శ్రీనివాసు, సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు ఆకునూరి శంకరయ్య, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, జెరిపోతుల దేవయ్య, వొన్నాల లక్ష్మీ నారాయణ, వి.రామక్రిష్ణ, మేకల లింగయ్య, తోట మల్లేశ్, రాజిరెడ్డి, మిట్టపల్లి మొగిలి, టి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్త్ర కన్వెన్షన్ సెంటర్, ది కాప్ కెఫెలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్







**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్, ది కాప్ కెఫె లను ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫెలు అధికారులకు, సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు. ఈ హాలును సిబ్బంది కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు, సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దికాప్‌కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. సోమవారం నుండి ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఐజి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సాధికారిక పట్టణ అధ్యక్షుడిగా సత్తయ్య



వేములవాడ, డిసెంబర్ 22 (జనంసాక్షి) వేములవాడ పట్టణ బీసీ సాధికారిత పట్టణ అధ్యక్షునిగా తూప్‌కారి సత్తయ్యను ప్రకటించినట్టు కరీంనగర్‌ఉమ్మడి జిల్లా బిసి సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం మున్నూరు కాపు సత్రం సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర బీసీ సాధికారిత సంగం గౌరవాధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 25 కులాల సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. బీసీ సారికాదత వేములవాడ సంఘం అధ్యక్షులుగా తు పుకారి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా కనపర్తి సుధాకర్ ,సాగరం రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇల్లెందుల వెంకటేశం, అధికార ప్రతినిధిగా గంగ శ్రీకాంత్ ,ప్రచార కార్యదర్శిగా గుండబోయిన రాజేందర్ ,కార్యదర్శులుగా రాజేష్, చందనం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా సాంబశివుడు ,చక్రపాణి, బూరుగుపల్లి రామస్వామి ,చేను హేమావతి తోపాటు మొత్తం 25 మంది కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు నరేందర్ తెలిపారు.

## అంబులెన్స్ సేవలపై విద్యార్థులకు అవగాహన



పెద్ద కొడప్గల్ డిసెంబర్ 22 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం అంబులెన్స్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ ద్వారా అత్యవసర పరిస్థితులలో వెంటనే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, అంబులెన్స్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# కాక ఆశయాలను కొనసాగిద్దాం.,

## వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్,డిసెంబర్ 22(జనంసాక్షి) : అట్టడుగు వర్గాల కార్మిక నాయకుడు ప్రజల మనిషి గడ్డం వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్వర్గీయ గడ్డం వెంకటస్వామి పదవ వర్ధంతి సందర్భంగా స్థానిక వెంకటస్వామి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు కార్మిక నాయకునిగా మాజీ కేంద్రమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పనిచేసిన కాక గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పెద్దదిక్కుగా ఉండి కాంగ్రెస్ పార్టీ దశ దిశ నిర్దేశం చేసిన ఏకైక వ్యక్తి కాక గడ్డం వెంకటస్వామి అని కొనియాడారు.అంచలంచలుగా ఎదిగి కేంద్రమంత్రిగా ఏఐసీసీ నాయకునిగా క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా కొనసాగుతూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన వ్యక్తి కాక వెంకట స్వామి అని పేర్కొన్నారు. కాక వెంకట స్వామి ఆశయాలను వారి కుమారులైన గడ్డం వివేక్ వెంకటస్వామి గడ్డం వినోద్ గడ్డం వంశీకృష్ణలు రాజకీయ రంగంలో రాణించాలని పేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, ముస్త్యా ల రవీందర్, సాయిరి మహేందర్, సజ్జద్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, రఫిక్, దేవేందర్, అబ్బయ్య గౌడ్, కోడి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన తపస్సు ఉపాధ్యాయ సంఘం

## - కుటుంబ సభ్యులతో నిరసన

పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి హన్మకొండ లోని ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత 13 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. అందులో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆదివారం సంఘీభావం ప్రకటించిన వారిలో తపస్సు ఉపాధ్యాయ సంఘం నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు ,రమేష్ బాబు, అశోక్ రాజు ,దిలీప్, వెంకటేశ్వర్లు, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ,మెతుకు తిరుపతి, పెద్దపల్లి మండల పిఆర్టి యు అధ్యక్షులు జెఎసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తిప్పని తిరుపతి, జేఏసీ మండలాధ్యక్షులు సుందరగిరి శ్రీనివాస్. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్, కేజిబివి రాష్ట్ర నాయకురాలు పుల్లూరు సంధ్యారాణి,రాజ్ కుమార్ జిల్లా నాయకులు ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐలు కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్లు, స్వప్న,విజయలక్ష్మి,జిల్లా డీఈఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, సిఆర్టి పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్ సిబ్బంది యు ఆర్ఎస్ సిఆర్టి లు,పాల్గొన్నారు.



# ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

## - ఆరోగ్యం క్షమించడంతో విరమించిన పోలీసులు

సుల్తానాబాద్,డిసెంబర్ 22(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బి సి వర్గాలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి, నాయకులను ఆసుపత్రికి తరలించారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనుకం గణేష్, మాతంగి రేవంత్ ఇద్దరు అమరణ నిరాహార దీక్షకు పూనుకున్నా రు. రెండో రోజు ఆరోగ్యం క్షమించడంతో ఇద్దరిని పోలీసులు ఆసుపత్రికి తరలించే వైద్య పరీక్షలు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐదు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సమాజంలో అట్టడుగు వర్గాలైన బడుగు బలహీన వర్గాలు తమకు కనీస అవసరాలైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం ఏర్పాటు అవుతుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.





# ఘనంగా జిల్లా స్థాయి సీఎం కప్ చదరంగ పోటీలు

## - పోటీలను ప్రారంభించిన డివైఎస్ఓ సురేష్

## - చదరంగా క్రీడను కెరీర్ గా ఎంచుకోవాలి

సుల్తానాబాద్,డిసెంబర్ 22(జనంసాక్షి) : జిల్లాస్థాయి సీఎం కప్ 15 సంవత్సరాల లోపు బాల, బాలికల చదరంగం,పోటీలు శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి.ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ సురేష్,జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆడటం వలన మెదడు చురుకుగా పనిచేస్తుందని, చెస్ ను కెరీర్ గా ఎంచుకోవాలని, విద్యార్థులు చదువులో రాణించాలంటే చెస్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిట్ రామయ్య, కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, పేట కార్యదర్శి దాసరి రమేష్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రణయ్ జావిద్ వెంకటేష్ సదయ్య ప్రణయ్ సత్యం,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్సమో డైరీ ఆవిష్కరించిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు



సుల్తానాబాద్, డిసెంబర్ 22(జనంసాక్షి) : శ్రీ బాలాజీ పంపు మోటార్స్ టెక్స్మో డీలర్ తెలంగాణ ఉద్యమకారుడు పడాల సతీష్ కు చెందిన ఆక్వా గ్రూప్ టెక్సమో నూతన సంవత్సర డైరీ ఆదివారం హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు పడాల సతీష్ గౌడ్ వ్యాపారంగంలో అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. రైతులకు టెక్స్మో పంపు మోటార్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు.

# సుభాష్ నగర్ శ్రీరామ్ నగర్ లో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు

సుల్తానాబాద్,డిసెంబర్ 22(జనంసాక్షి) :

గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు ఆదివారం మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ శ్రీరాంనగర్లలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపు 116 మందికి బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి అనుదీప్, సింధుజ తెలిపారు. అనంతరం టీబి అనుమానితుల నుండి స్పూ టం శాంపిల్స్ సేకరించారు. మన పంతం నినాదాలతో ర్యాలీ నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్, సింధుజ, సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, టిబి సూపర్వైజర్ సురేందర్, ఏఎన్ఎంలు సరస్వతి, శారద ఆశా కార్యకర్తలు మరియమ్మ, రమాదేవి, స్వప్న, కె రమాదేవి పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యా వ్యవస్థలో కీలకం

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి





రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 (జనం సాక్షి) :
విద్యా వ్యవస్థలో విద్యతోపాటు, విద్యార్థులకు వివిధ రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించేలా ప్రభుత్వం చేపట్టే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో అమలుపరిచే సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర కీలకమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మంగ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సమగ్ర శిక్ష 13వ రోజు దీక్షలో భాగంగా ఆదివారం ఆయన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కేజీబీవీలను అద్భుతంగా నడిపిస్తూ కార్పొరేటు స్థాయికి దీటుగా పేద విద్యార్థినీలు ఉన్నత శిఖరాలను చేరడంలో అద్భుతంగా సమగ్ర శిక్ష ఉపాధ్యాయినీలు పని పనిచేస్తున్నారని అన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఏమాత్రం తీసిపోకుండా విద్య వ్యవస్థలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగుల కృషి గొప్పదన్నారు. గత 18-20 సంవత్సరాలు నుంచి విద్యా వ్యవస్థ కోసం పనిచేస్తున్న వీరిని ప్రభుత్వం కనీస అవసరాలు తీర్చకుండా విస్మరించడం బాధాకరమన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న దీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేయనున్న పోలు సత్యనారాయణ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. వేములవాడ మాజీ మండల విద్య, సెక్టోరియల్ అధికారి రాజేంద్ర శర్మ తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల క్రిషన్, పి ఆర్ టి యు నాయకులు సురేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, గడ్డం శంకరయ్య, సమగ్ర శిక్షకు చెందిన అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి వెంకట స్వామి వర్ధంతి



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 22 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభ్యుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం కన్ఫెరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో కేంద్ర మాజీ మంత్రివర్యులు జి.వెంకట స్వామి (కాకా) ఆదివారం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం బండి వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.... భారత పార్లమెంటు సభ్యుడుగా, నిరు పేదల పెన్నిదిగా, కేంద్ర మంత్రిగా, అందరూ అభిమానంగా కాకగా పిలుచుకునే వెంకటస్వామి మామూలు స్థాయి నుండి అతున్నత స్థాయికి ఎదగడానికి వారు పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహా రావ్, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వెంకట స్వామినివాళులు అర్పించిన నాయకులు....

మాజీ కేంద్ర మంత్రివర్యులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట స్వామి (కాకా) వర్ధంతిని ఆదివారం తెలంగాణ చౌరస్తా వద్ద వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ...కాకా చేసిన సేవలు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, కార్పొరేటర్స్ శంకర్‌నాయక్, సాగంటి శంకర్, సీనియర్ నాయకులు జక్కుల దామోదర్ రావు, సదానందం, బండారి తిరుపతి, మార్క రాజు, కేశవులు, తిరుపతి రెడ్డి, అన్వర్, మెరుగు రాజేశం, ఇరికి మహేష్. సంపత్, తదితరులు పాల్గొన్నారు.











## ఆర్జీ-2 ఏరియాలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 22 (జనంసాక్షి) :
సింగరేణి దినోత్సవ ఉత్సవాలలో భాగంగా ఆర్జీ-2 ఏరియాలోని వివిధ గనులలో పని చేస్తున్నటువంటి నలుగురు అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని ఏరియా డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సీహెచ్‌పీ డీవైఎస్‌ఈ ప్రదీప్ కుమార్, ఓసీపీ-3 అడిషనల్ మేనేజర్ తాళ్ళూరి శ్రీధర్ ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రిషియన్ బి.రఘు, ఓసీపీ-3 ఈపీ ఆపరేటర్ తాండ్ర సత్యనారాయణ ఎంపికయ్యారు. వీరిని ఆర్జీ-2 ఏరియా ఏపిజె.అబ్దుల్ స్టేడియం నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో ఏరియా జీఎం వెంకటయ్యచేతుల మీదుగా ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ఎంపీ వెంకట స్వామి 10వ వర్ధంతి



పెద్దపల్లి,డిసెంబర్ 22 (జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంము లోని మున్సిపల్ కార్యాలయంలో స్వర్గీయ ఆదివారం మున్సిపల్ మేనేజర్ కె.శివప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 10,వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 24, 25న నిరసన కార్యక్రమాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (జనం సాక్షి)
పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్య ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ అలీ, ఆధ్వర్యంలో 24 25 తేదీలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం బిజెపి మరియు అంబేద్కర్ పై అనుచిత వాక్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితులను కించపరిచే ఉద్దేశంతో అంబేద్కర్ ను మరియు ఆయన రచించిన రాజ్యాంగాన్ని టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, జిల్లా లీగల్సేల్ అధ్యక్షులు దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, తేజ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డికి విద్యార్థులు ఎంపిక



గాంధారి డిసెంబర్ 22 జనం సాక్షి
రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు పెట్ సంగం ఉన్నత పాఠశాలకూ చెందిన సుచరిత, ఉష లు ఎంపికలో అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు, ఈ నెల 20 న జిల్లా కేంద్రంలోని లయోలా కళాశాలలో ఆవరణలో జరిగిన ఎంపిక పోటీలో అద్భుత క్రీడా ప్రదర్శన చేయడంతో వాళ్ళను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 23 నుండి హైదరబాద్ స్పోర్ట్స్ స్కూల్ హకీమ్ పెట్ లో జరిగే 58 వ రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు కామారెడ్డి జిల్లా కూ ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపిక అయిన విరిని గ్రామ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియోషన్ కార్యాలయాన్ని అసోసియేషన్ సభ్యులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారడ, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మసరత్, కోశాధికారి కొమరవెల్లి జయప్రకాష్, ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఫోరండ్ల పరమేశ్వర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జక్కె శ్రీనివాస్, గంగుల రవి, దుగ్యల నరసింగరావు, ఉనుగొండ ప్రకాష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నుగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టరేట్లో మాజీ మంత్రి వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (జనంసాక్షి)
కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలను అధికారికంగా ఆదివారం కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. వర్ధంతి వేడుకలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, వెంకట్ రాజు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 22 జనంసాక్షి
మండలంలోని పోచారం గ్రామానికి చెందిన టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది.కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పోచారం గ్రామానికి చేరుకొని మృతుడు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మనోధైర్యంతో ముందుకు సాగాలని కుటుంబసభ్యులకు ధైర్యం నింపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి,విట్టల్ రెడ్డి,వాసు రెడ్డి,నరసింహ రెడ్డి,శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 22 జనం సాక్షి
మండలంలోని ఆత్మకూర్,మెల్లకుంట తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,రమావత్ నిల్య నాయక్ల కుమార్తెల వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొని ఇరువురి వధూవరులను నిండు నూరేళ్లు పిల్లపాపలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అలాగే తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ వేడుకల్లో కూడా ఎమ్మెల్యే మదన్మోహన్రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి,వాసురెడ్డి, విట్టల్ రెడ్డి,బాల్రెడ్డి,గంపల వెంకన్న,జీవరత్నం,శ్రీధర్ గౌడ్, వస్త్రం నాయక్,వజ్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ లో తెలంగాణ విద్యార్థులను కలిసిన మాజీ జడ్పిటిసి




గాంధారి డిసెంబర్ 22 జనం సాక్షి
ఆస్ట్రేలియా దేశంలో సిడ్నీ నగరంలోని వెస్ట్రన్ సిడ్ని యూనివర్సిటీ లో తెలంగాణ విద్యార్థులను కలిసిన మాజీ జడ్పిటిసి, ఆస్ట్రేలియా దేశంలో సిడ్నీ నగరంలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ లో తెలంగాణ విద్యార్థులను కలిసిన మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు. విద్య ఉపాధి గురించి విద్యార్థులతో చర్చించి విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కనాలి సహకారం చేసుకుని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. తల్లిదండ్రుల కలలను పడగల రాజేశ్వర్ సహకారం చేయాలని చెప్పారు. పార్ట్ టైం లో జాబు చేస్తూ విద్యను అభ్యసిస్తున్నామని విద్యార్థులు చెప్పడం జరిగిందన్నారు.ఆస్ట్రేలియాలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఇమిగ్రేషన్ వీసా సౌకర్యాలు మరింతగా చేరువయ్యే విధంగా ఉండాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వర్ కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కమ్మర్పల్లి 22 డిసెంబరు (జనంసాక్షి) మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులైన కృష్ణ గౌడ్ కు 60 వేలు లావణ్య 32 వేలు సరస్వతి 13 వేల రూపాయలు మొత్తం ఒక లక్ష 5000 రూపాయలు చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆర్థిక సహాయం అందజేయుటలో కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీత్ పాషా,నిమ్మ రాజేంద్రప్రసాద్, బుచ్చి మల్లయ్య, ప్రదీప్, నాగరాజు, శ్రీను,గణేష్, శేఖర్, గంగారం తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం

రామగిరి, డిసెంబర్ 22(జనంసాక్షి) :
సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంతి (రిటైర్మెంట్) ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ నెల సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాలులో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. త్వరలో ఒక కమిటీ వేసుకుని విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై తీర్మానం చేసి సింగరేణి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని తీర్మానించారు.

# ఆర్జీ-3, ఏ.పి.ఏ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు ఎంపిక



THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
RAMAGUNDAM-3 & ADRIYALA PROJECT AREA
Details of Best Employees from RG-3 & APA to be honoured on the eve of Singareni Day Celebrations-2024

| NCWA Employee – APA | NCWA Employee –APA | Executive Cadre- APA | Executive Cadre- APA |
|---|---|---|---|
| Sri Kodati Sampath Rao | Sri Mariya Das | Sri Dudipala Ashok | Sri Rageti Yadagiri |
| EC No.1114276 | EC No.1600667 | EC No.126377 | EC No.50974 |
| Sr.Mining Sirdar | Multi Job Worker | Dy.Manager | Dy.SE (E&M) |
| ALP, APA | ALP, APA | ALP, APA | ALP, APA |
| NCWA Employee – RG3 | NCWA Employee – RG3 | Executive Cadre – RG3 | Executive Cadre – RG3 |
| Sri Ponnam Rajaiah | Sri Kummari Laxminarayana | Sri Ande Kotaiah | Sri Nanadamuri Ramakrishna |
| EC No.1459838 | EC No.210898 | EC No.989539 | EC No.500709 |
| General Mazdoor | EP Operator | Addl.Manager | Dy.SE (Civil) |
| OC-1, RG-3 | OC-2, RG-3 | OC-1, RG-3 | Civil Dept., RG-3 |

రామగిరి, డిసెంబర్ 22(జనంసాక్షి) :
సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-3 ఏరియా నుండి ఓ.సి-1 అడిషనల్ మేనేజర్ ఎ.కోటయ్య, సివిల్ విభాగం డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్.రామకృష్ణ, ఓ.సి-2 ఇ.పి.ఆపరేటర్ కె.లక్ష్మినారాయణ, ఓ.సి-1 జనరల్ మజ్దూర్ పి.రాజయ్య, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి డిప్యూటి మేనేజర్ డి.అశోక్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.యాదగిరి, సీనియర్ మైనింగ్ సర్దార్ కె.సంపత్ రావు, మల్టీ జాబ్ వర్కర్ మరియా దాస్ లు ఎంపిక కావడం జరిగిందని, వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనారోగ్యంతో మృతి

### అంతిమయాత్రలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బోయిన్ పల్లి డిసెంబర్ 22 (జనంసాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య అనారోగ్యం తో మృతి చెందారు. గంగిపల్లి లచ్చయ్య అంతిమ యాత్ర లో పాల్గొని పడే మోసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఏల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాబు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి

### కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు నమ్మకం లేక కాంగ్రెస్ నాయకు,కార్యకర్తలు బిఆర్ఎస్లో చేరికలు



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 22 జనంసాక్షి: మండలంలోని వాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీలను వీడి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి కృషి చేద్దామని మరియు ఈ దొంగ హామీల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడమన్నారు.బిఆర్ఎస్ పార్టీ మరియు నేను మీకు అన్ని విధాల అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేక కెసిఆర్ కావాలని బిఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు చేరినట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ తెలిపారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీలను నుండి పచ్చుంటి చందర్,గడ్డం అశోక్,గడ్డం కిష్టయ్య,కోడె సాయిలు,కోడే చిన్న సాయిలు,బాలింగం గోపాల్, రాఘవులు,పుట్టి రవి,డేక్ దత్తు,దాకే నాందేవ్,గడ్డం నరసింహులు,అంతన్నగారి నర్సింలు,మన్నే సిద్ధూ,పుట్టి నర్సింలు సుమారు 50 మంది చేరినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ గుర్రాల సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గడ్డం వెంకట్ స్వామి ( కాక) 10 వ వర్ధంతి...

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు..

జమ్మికుంట, డిసెంబర్ 22 (జనం సాక్షి):
పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా పేదల పాలిటి పెన్నిధి, కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 10 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహోనీయుడు అని, రాజకీయ భీష్ముడు, కార్మిక బాంధవుడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్, పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య ను పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్...



జమ్మికుంట,డిసెంబర్ 22 (జనంసాక్షి):
జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య సోదరుడు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు . ఆదివారం మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిట్ల కళావతి మోహన్, మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, నాయకులు కామిశెట్టి మల్లయ్య, పొనగంటి అంజయ్య, పొనగంటి రవీందర్, చందుపట్ల కృష్ణారెడ్డి, పొనగంటి కొమరయ్య ,బల్గూరి మాధవరావు, జెమిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పద్మావతి మల్లన్న కళ్యాణ మహొత్సవం జాతరకు హాజరైన అశేష ప్రజావాహిని

బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ పద్మావతి మల్లన్న స్వామి జాతరలో భాగంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పండితులు అనంతరం గ్రామం నుండి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో మల్లన్న స్వామి ఆలయంకు చేరుకుని కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విశాఖపట్నంకు చెందిన కాసు మహాలక్ష్మీ, మల్లారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఊట్ పల్లి గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది మది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం



బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :
శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రవేశికా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ మండల విద్యాధికారి నాగయ్య విచ్చేసి, శ్రీనివాస రామానుజ యొక్క గొప్పతనాన్ని, నిజ జీవితములో గణితము యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అనంతరం గణితము బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు. గణితము ద్వార ఆలోచనా శక్తిని పెంపొందించుకోవచ్చుని, సృజనాత్మకతకు పదును పెట్టేది గణితము అని తెలియజేస్తూ క్విజ్ కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థులకు, పాఠశాల గణిత విభాగమునకు చెందిన ఉపాధ్యాయులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి అధ్యక్షులు రామకృష్ణ, సభ్యులు కేవీ సత్యనారాయణ శ్రీనివాస రాజులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.



## అయ్యప్పశబరిమల యాత్ర బస్ బుకింగ్..

మల్లాపూర్ డిసెంబర్22 (జనంసాక్షి) :
మల్లాపూర్ మండలంలోని శ్రీ కనక సోమేశ్వర ఆలయం వద్ద ఏలేటి నర్సారెడ్డి అయ్యప్ప గురుస్వాముల వారి అయ్యప్ప స్వాములబృందం సమావేశంను ఏర్పాటు చేసుకొని శబరిమల యాత్రకు వెళ్లాలని నిర్ణయించుకొని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ గారిని మరియు వారి బృందం కలవడం జరిగింది. డిపో మేనేజర్ మరియు వారి బృందం మాట్లాడుతూ.... టీ.జి.ఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా మరియు సుఖవంతంగా ఉంటుందని ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తీసుకువస్తామని.మరియు మీకు అందజేసే సూపర్ లగ్జరీ బస్సులో ఆడియో వీడియో కోచ్ మరియు పుష్ బ్యాక్ సీట్లు, సీట్ల వారిగా చార్జింగ్ పిన్నులు ఉంటాయి. అని మీకు మరింత మెరుగైన సేవలను అందిస్తామని టీజిఎస్ ఆర్టీసీని ఆదరించమని కోరడం జరిగింది. మల్లాపూర్ మండల గురు స్వాములైన మేము గత సంవత్సరంలో శబరిమల యాత్రకు తీసుకువెళ్లిన అయ్యప్ప స్వాములను కూడా ఆర్టీసీ సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు టీజేఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని మంచి నాణ్యమైన బస్సును అందిస్తారని. తెలుపగా మేము కూడా టీజిఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును డిపో మేనేజర్ ఆధ్వర్యంలో శబరిమల యాత్రకు బస్ బుక్ చేసుకోవడం జరిగిందని స్వాములు తెలపడం జరిగింది.

## వెంకట్రావుపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణ నవగ్రహ భూమి పూజ మహొత్సవం..



మల్లాపూర్, డిసెంబర్22 (జనంసాక్షి)
మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో ఆదివారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నవగ్రహ ఆలయ నిర్మాణానికి కావలసిన 1.60,000/- మొత్తం విరాళాన్ని గెల్లి మల్లేష్-రజిత గొర్రెపల్లి అందజేసి మరియు భూమి పూజ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, మరియు ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు..

## మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




మంథని, (జనంసాక్షి):
పెద్దపల్లి జిల్లా మంథని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్, మాజీ హెడ్ మాస్టర్ దుద్ధిళ్ల గణపతికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు, నాటికలు కన్నుల పండుగగా జరిగాయి. శాంతా క్లాస్ వేషధారణలో ఉన్న విద్యార్థి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆలపించిన క్రైస్తవ భక్తి గీతాలు అలరించాయి.

# పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణి



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పేద క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రేమను చూపుతూ ఇతరులకు సహాయం చేసేవారీగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని, ఆయనను అనుసరించి జీవించాలని అన్నారు. కన్య మరియు గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్ధన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 135వ వసంతంలోకి అడుగిడుతున్న సింగరేణి..







(జనంసాక్షి-గోదావరిఖని)

సింగరేణి సంస్థ 135వ వసంతంలో అడుగుపెట్టింది.ఎన్నో అవంతరాలు..ఆటుపోట్లు ఎదుర్కొని సుస్థిర స్థానం సంపాదించింది.దేశంలోని ప్రభుత్వరంగ సంస్థల్లో ఒక్కటిగా మంచి పేరు తెచ్చుకుంది.దక్షిణ భారతదేశానికి బొగ్గు సరఫరా చేస్తోంది.సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు మీద ఆధారపడి అనేక సంస్థలు మనుగడ సాధిస్తున్నాయి.సింగరేణి సంస్థ మీద ఆధారపడి ప్రత్యక్షంగా 44వేల మంది ఉద్యోగులు, 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు.వీరి మీద ఆధారపడి అనేక కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి.గోదావరి పరివాహాక ప్రాంతాల్లో ఇమిడి కృతమైన బొగ్గు గనుల నుంచి నూతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో భూగర్బ గనులు, భూఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి సాధిస్తోంది.ఈ ఉత్పత్తి ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు అనేక రకాలుగా లబ్దిపొందుతున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో (మిశ్రమ ఆర్ధిక వ్యవస్థగా రూపాంతరం చెందింది).జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ కింగ్ ఖమ్మం జిల్లా 'ఇల్లందు'గ్రామంలో బొగ్గు గనులను కనుగొన్నాడు.సమైఖ్య రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రధానంగా గోదావరి జిల్లాల వారు, 'సర్ ఆర్ధర్ కాటన్' చేసిన సేవలను ఎలా గుర్తుంచుకుంటారో.. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి గనులతో..ఈ జిలాల ప్రజలు డాక్టర్ కింగ్‌ను కూడా మరిచిపోరు.ఇక్కడ దొరికే ప్రతి 'బొగ్గు' మీద 'డాక్టర్ కింగ్' పేరు ఉంటుంది అంటే అతిశయోక్తి కాదు.

గోదావరి జిల్లాల వారు కూడా అక్కడ పండే ప్రతి బియ్యం గింజ మీద సర్ ఆర్ధర్ కాటన్ సంతకం ఉంటుంది అంటారు.1886లో ఇంగ్లాండులో ఉన్న 'ది హైదరాబాద్ (డెక్కన్) కంపెనీ లిమిటెడ్', 'ఎల్లెందు' పరిసర ప్రాంతాలలో బొగ్గు గనులను తవ్వుకొనే హక్కు సంపాదించింది. 23 డిసెంబరు 1920న 'హైదరాబాద్ కంపెనీస్ ఛట్టం ప్రకారం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా 'ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సి.సి.ఎల్) 'పేరుతో ఏర్పడింది.హైదరాబాద్ (డెక్కన్) కంపెనీ లిమిటెడ్‌కి చెందిన సమస్త హక్కులను (అప్పులు,ఆస్తులు) సింగరేణికి చెందినవిగా గుర్తించారు. కాలక్రమంలో 1956 కంపెనీస్ చట్టం ప్రకారం, ప్రభుత్వ సంస్థగా అవతరించింది.

శ్రామికుల సంక్షేమం:

సింగరేణి సంస్థ తెలంగాణా అభివృద్ధి, ఆత్మగౌరవ, రాష్ట్రసాధన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించింది.దీంతో సింగరేణి సంస్థ శ్రామికుల సంక్షేమం తెలంగాణా ఏర్పడ్డ తర్వాత ముఖ్యమైన అంశమయింది.ఎప్పటినుంచో ఉన్న వారసత్వ ఉద్యోగాల ప్రతిపాదన అమల్లోకి వచ్చింది.2016 నవంబరులో వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు సింగరేణి సంస్థ అంగీకరించింది. దీనికి సంబంధించి 15ఏళ్ల తర్వాత చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 2016 అక్టోబర్ 11 నాటికి 48-56 వయస్సు మధ్యగల కార్మికులు వారసత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కార్మికుల కుమారులు, అల్లుడు, సోదరుడు వారసత్వ ఉద్యోగాలు పొందేందుకు అర్హులని పేర్కొంది. అయితే 18-35 ఏళ్ల వయసున్న వారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని ప్రకటించింది. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలపై 2002లో అప్పటి ప్రభుత్వ నిషేధం విధించింది. దీంతో కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేసినా ఫలితం లేకుండా పోయింది.అయితే తెలంగాణా రాష్ట్రసాధనా ఉద్యమ సమయంలో 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో సింగరేణి వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరిస్తామని తెరాస రాజకీయ పార్టీ హామీ ఇచ్చింది.దానికి అనుగుణంగానే అ అంశంపై పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వం,వారసత్వ ఉద్యోగాల ప్రతిపాదనను అంగీకరించింది.



లక్ష్యాలు,ఫలితాలు:

కొత్తగూడెం పట్టణానికి దగ్గరలో ఉన్న గౌతంఖని సింగరేణి ఓపెన్‌కాస్ట్ 2011 మే 1న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (సింగరేణి కాలరీస్ సంస్థ) విద్యుత్ రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో సింగరేణిలోనే బొగ్గు వినియోగం పెరిగే అవకాశం, పవర్ ప్రాజెక్టలకు బొగ్గు సరఫరాల్లో కొరత రాబోతుంది. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థ విద్యుత్ రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో సింగరేణిలోనే బొగ్గు వినియోగం పెరిగే అవకాశం కనిపిస్తోంది. గడచిన ఆర్ధిక సంవత్సరంలో 51.3 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని నిర్దేశించుకుని 36 భూగర్భ, 14 ఓపెన్‌కాస్టు గనుల ద్వారా అనేక అవరోధాలను అధిగమించి లక్ష్యాన్ని సంస్థ అధిగమించింది.

పవర్ సెక్టార్‌కు 72శాతం బొగ్గును రవాణా చేయడం విశేషం:

సంస్థతో ఒప్పందం ఒప్పందం ప్రకారం చేయవలసిన బొగ్గు సరఫరా సరఫరా చేసిన బొగ్గు ఎపి జెన్‌కోతో ఇంధన సరఫరా ఒప్పందం ప్రకారం 113.40 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయవలసి ఉండగా రికార్డు స్థాయిలో 151.95 లక్షల టన్నులు సరఫరా చేసింది. 134శాతం ఎన్‌టిపిసికి 133.88 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసింది.131శాతం సిమెంట్, హెవీవాటర్ ప్లాంట్, స్పాంజ్ ఐరన్ ఎన్ఎండిసి నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యూనిట్లకు అవసరాలకు అనుగుణంగా బొగ్గు సరఫరా చేస్తోంది. అయితే తొలిసారిగా విద్యుత్ రంగంలోకి అడుగులు వేస్తూ ఆదిలాబాద్ జిల్లా శ్రీరాంపూర్ సమీపంలోని జైపూర్ వద్ద 5685 కోట్ల రూపాయలతో 1200 మెగావాట్ల సామర్థ్యంతో 600 మెగావాట్ల చొప్పున రెండు విద్యుత్ ప్లాంట్లను నిర్మిస్తూ 2015-16 ఆర్థిక సంవత్సరం నాటికి విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించి శరవేగంగా పనులను కొనసాగిస్తోంది.

ఈ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభమై సంవత్సరానికి 500 లక్షల టన్నుల బొగ్గును వినియోగిస్తోంది. ఇప్పటివరకు సింగరేణి కాలరీస్ సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు మినీ విద్యుత్ ప్లాంట్లకు ఉపయోగిస్తున్న బొగ్గు వినియోగంతోపాటు అదనంగా సంవత్సరానికి 500 లక్షల టన్నులు వినియోగించాల్సి వస్తోంది. అప్పటికి, సింగరేణిలో అదనంగా నూతన బొగ్గు ప్రాజెక్టలు ప్రారంభం కాకపోతే, ఇప్పటివరకు పవర్ సెక్టార్‌తో పాటు ఇతర సెక్టార్లకు బొగ్గును సరఫరా చేసే సింగరేణి కాలరీస్ సంస్థ, ఇతర రంగాలకు, అవి ఆశించే స్థాయిలో బొగ్గును సరఫరా చేసే అవకాశాలు తక్కువ అవుతాయి.సింగరేణికి అనుబంధంగా ఉన్న అన్వేషణ విభాగం బొగ్గు నిల్వల నిర్ధారణ కోసం నిర్వహించే డ్రిల్లింగ్ పనులకు పలుచోట్ల ఆటంకాలు ఎదురవుతుండటంతో నూతన ప్రాజెక్టల ఏర్పాటు సందేహంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ సింగరేణి సంస్థ బొగ్గును సొంత అవసరాలతో పాటు ఇతర రంగాలకు సరఫరా చేసేందుకు తన శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నది.సింగరేణి కాలరీస్ సంస్థ ఇప్పటివరకూ గోదావరి లోయలో 1501 మిలియన్ టన్నుల బొగ్గు బయటకు తీసింది.

- ఉత్పత్తిలో నంబర్ వన్ ఆర్‌జీ-1: జీఎం లలిత్‌కుమార్..

సింగరేణి ఆర్‌జీ-1లో బొగ్గు ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నది.కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్ల సహకారంతో ముందుకు కొనసాగుతున్నాం.కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. రాబోయే రోజుల్లో మేడిపల్లి ఓసీపీలో విద్యుత్ ప్లాంట్ నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాం.ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నాం.సింగరేణి ఆర్‌జీ-1 పరిధి జీడీకే.ఓసీపీ-5 ఆర్‌జీ-1కు గుండెకాయలంటిది.

# 'ఖని'లో ఘనంగా వెంకటస్వామి వర్ధంతి..

గోదావరిఖని, జనంసాక్షి :

దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ (కాక) వెంకటస్వామి 10వ వర్ధంతి వేడుకలు గోదావరిఖనిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాక విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ బంగి అనిల్‌కుమార్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి హాజరై 'కాకా' సేవలను కొనియాడారు.వెంకటస్వామి ఈ ప్రాంతానికి చేసిన సేవలను తెలిపారు.సింగరేణి కార్మికులకు ఎనలేని సేవలు చేశారని,వారికి పెన్షన్స్ స్కీం అమలు చేయడంలో కీలకపాత్ర కాక పోషించారన్నారు. సింగరేణి ఆర్ధిక నష్టాల్లో ఉన్నప్పుడు కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా బిఎఫ్ఐఆర్ నుండి కాపాడిన ఘనత కాక వెంకటస్వామి దేనని గుర్తు చేశారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కేంద్ర మంత్రిగా సుదీర్ఘంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, అంతేకాకుండా ఆర్ఎఫ్‌సిఎల్ పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి పదివేల కోట్లకు పైగా ఋణాన్ని మాఫీ చేపించిన ఘనత వివేక్ దేనని పేర్కొన్నారు.గడ్డం వంశి పెద్దపల్లి పార్లమెంటు సభ్యునిగా కాక అడుగుజాడల్లో నడుస్తూ..ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కొనియాడారు.వారి త్యాగాలను..సేవలను ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుర్తెరిగి కాక అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.మల్లికార్జున్, దీటి బాలరాజు, కార్పొరేటర్లు ముస్తఫా, అడ్డాల స్వరూప రామస్వామి, దుబాసి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని ఓదెలుయాదవ్,గట్ల రమేష్, వెంకటరమణ, యాకూబ్, రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్,ఇండ్ల ఓదెలు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన కళా క్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలి

**గద్దర్ యాది సభలో వక్తలు .. విగ్రహ ఏర్పాటుకు కమిటీ రూపకల్పన - తరలి వచ్చిన ప్రజాసంఘాల నాయకులు..**

**ఆటపాటలతో గద్దర్ నామ స్మరణ .. గద్దర్ గళం ఆధ్వర్యంలో సమావేశం**



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి) :
ప్రజాయుద్ధ నౌక గద్దర్ చేసిన త్యాగం అజేయమైందని కవులు కళాకారులు, మేధావులు పెద్ద మొత్తంలో కొనియాడారు. గద్దర్ గళం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవులు కళాకారుల ఆత్మీయ సమావేశం గజ్జల స్వామి అధ్యక్షతన ఆదివారం ఒక ప్రైవేటు హొటల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ఫౌండర్ కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ... ఈ దేశ సాంస్కృతిక రంగంలో గద్దర్ పోషించిన పాత్ర విలువైనదని గుర్తు చేశారు. ఆ మహనీయుని సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు. అందుకోసమే గద్దర్ గళం సంస్థ తెలంగాణ 10 జిల్లాలలో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు కార్యక్రమాన్ని తలకెత్తుకుందని గుర్తు చేశారు. అందులో భాగంగా వచ్చే నెల 31న గద్దర్ జయంతి రోజు ఆయన విగ్రహాన్ని కరీంనగర్ గడ్డమీద ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు. అలాగే కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొరవి వేణుగోపాల్ మాట్లాడుతూ... గద్దర్ తెలుగు సమాజంలోనే కాదు యావత్ దేశంలోనే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఆయన పాటలు నేటికీ ప్రజల నోళ్లల్లో సజీవంగా ఉన్నాయని వాటిని ఉదాహరణ సహితంగా పాడి వినిపించారు. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడం శుభసూచకమని నిర్వాహకులని అభినందించారు. గద్దర్ కు కరీంనగర్ నేలకు విడదీయరాని సంబంధం ఉందని యాది చేసుకున్నారు. ఆయన ప్రభావంతో ఎంతోమంది కళాకారులు ఎదిగి వచ్చారని గుర్తు చేశారు. ఈ సభలో ప్రముఖ కవి రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ... తెలుగు నేల మీద ఎన్నో ఉద్యమాల్లో గద్దర్ పాటలు పోషించిన పాత్ర మరువలేనిదని అందుకే ఆయన జ్ఞాపకంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తూ గద్దర్ గళం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా గతంలో హైదరాబాద్ శివారులోని తెల్లాపూర్ తో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరులో వేలాది మందితో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. బహుజన ఉద్యమ నాయకులు గజ్జల స్వామి మాట్లాడుతూ... కరీంనగర్ నేల నుండే విప్లవోద్యమానికి గానీ, తెలంగాణ ఉద్యమానికి గానీ సాంస్కృతిక పునాదులు పడ్డాయని, అనేకమంది కళాకారులు ఇక్కడినుండే తయారయ్యారని గుర్తు చేశారు. వారి అందరి మీద బలమైన ప్రభావం వేసినా మహా కళాకారుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. ఆ మహా కళాకారుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద గద్దర్ అభిమానుల మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ప్రముఖ నాయకులు రాములు, అజయ్, మార్వాడి సుదర్శన్, కవులు, కళాకారులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టులు జాదవ్, జన్నారం శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతకూకట్ల దంపతులు

సుల్తానాబాద్,డిసెంబర్ 22(జనంసాక్షి) :
సుల్తానాబాద్ మున్సిపల్ రెండో వార్డుకు చెందిన జంగా రాజమల్లు కుమారుడు జంగ రమేష్ వివాహం గోదావరిఖనిలో జరగగా, ఆదివారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు చంద్రకళ దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డుకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 ఏరియా ఉత్తమ ఉద్యోగులు..




గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్‌జీ-1 ఉత్తమ ఉద్యోగులను యాజమాన్యం ఆదివారం ప్రకటించింది. ఏరియా వర్క్‌షాపు ఎలక్ట్రిషియన్ తెల్లబియ్యం దేవయ్య, జీడీకే.ఓసీపీ-5 ఈపీ ఫిట్టర్ వి.సోమనర్సయ్య, జీడీకే.11వ గని ఈఈ (ఈ అండ్ ఎం) కె.కొమురయ్య, జీఎం ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ పర్సనల్ డిపార్ట్‌మెంట్ బంగారు సారంగపాణి ఉన్నారు.సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో సాయంత్రం ఆర్.జి.1 ఏరియా జియం లలిత్ కుమార్, ముఖ్యఅతిథుల చేతులమీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుంది.



# ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిస్తే ఓర్వలేని కార్మిక సంఘాలు..

**- కొత్త గనులు వస్తేనే సింగరేణికి మనుగడ..**
**- సింగరేణికి రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి..**
**- యూనియన్ మెంబర్‌షిప్‌కు కార్మిక వర్గం సహకరించాలి..**
**- జనరల్ బాడీ సమావేశంలో కొరిమి రాజ్‌కుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి లో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిస్తే తోటి కార్మిక సంఘాలు ఓర్వడం లేదని, ఇది ట్రేడ్ యూనియన్ విధానానికి మంచి పద్ధతి కాదని, పాలిపగ లాగా ఏఐటియుసిపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణిలో గత పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ ఉంటె కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, స్ట్రక్చర్ సమావేశాలు జరుగడం లేదని ఏఐటియుసి పలు మార్లు సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని గత ప్రభుత్వాన్ని కోరిన ఎన్నికలు పెట్టలేదని, ఎన్నికలు పెట్టాలని ఏఐటియుసి హైకోర్టు కు వెళ్లడం తో సింగరేణి లో డిసెంబర్ 27 న ఏడవ సారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిస్తే, తోటి కార్మిక సంఘాలు ఓర్వడం లేదని పైగా పస లేని విమర్శలు చేస్తూ కార్మికుల మనసుల్లో ఏఐటియుసి పై విషబీజాలు నాటుతూ వారిని అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా ఏఐటియుసి ఎదుర్కోంటుందని ఆయన అన్నారు . అసలు సింగరేణి లో ఎన్నికలు అవసరం లేదని యాజమాన్యం తో ములాఖతై కార్మికుల కు ద్రోహం చేసిన సంఘాలు ఏఐటియుసి పై ఆరోపణలు, విమర్శలు చేసే నైతిక అర్హత లేదని ఆయన అన్నారు.

ఏఐటియుసి ఎన్నికల్లో గెలిచిన తరువాత పది నెలలకు గుర్తింపు పత్రం తీసుకున్న వెంటనే నవంబర్ లో కార్మికుల ముఖ్య మైన సమస్యలను స్ట్రక్చర్ సమావేశం లో మాట్లాడడం జరిగిందని, కొన్నింటి పై అవగాహన కుదిరిందని, మిగతా వాటిని సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ లో మాట్లాడుతామని ఆయన అన్నారు. కార్మికుల మొత్తం సమస్యలు ఒకే సారి కావని, ఒక పద్ధతి ప్రకారం గా యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని వాటిని ఏఐటియుసి తమ పోరాటాలతో ఎదుర్కొంటు కార్మికుల పక్షాన నిలబడుతామని ఆయన అన్నారు. సింగరేణి కి రావలసిన 33వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, సింగరేణి లో పాతబడిన మిషన్ లతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, కొత్త మిషన్ ల కోసం బడ్జెట్ అవసరం ఉందని, సింగరేణి యాజమాన్యం వద్ద బడ్జెట్ లేదని, ఎన్టీపీసీ కి సరపరా చేస్తున్న బొగ్గు డబ్బులతో కార్మికుల కు జీతాలు అతి కష్టం మీద ఇస్తున్నారని, కనుక రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇస్తే సంస్థ మనుగడ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. యూనియన్ మెంబర్ షిప్ కు కార్మిక వర్గం సహకరించి ఏఐటియుసి ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ లు మాట్లాడగా, బ్రాంచి నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, మిట్ట శంకర్, కే. శ్రీనివాసరావు, ఎం.డి.సోహేల్, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, ప్రజా సంఘాల నాయకులు సూర్య, ప్రీతం, ఎం.ఎ.గౌస్ తో పాటు ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

